ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 08-06-2025 సమయం 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో ముగ్గురు మంత్రులు కొద్ది సేపటి క్రితం ప్రమాణ స్వీకారం చేశారు.

2. జూబ్లీహిల్స్ శాసనసభ్యులు మాగంటి గోపినాథ్ ఈ తెల్లవారుజామున మరణించారు.

3. హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ రచించిన ‘ప్రజల కథే - నా ఆత్మకథ ’ పుస్తకాన్ని మాజీ రాష్ట్రపతి రామ్ నా థ్ కోవింద్ ఈరోజు హైదరాబాద్ లో ఆవిష్కరించారు.

**4.** నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లో చేప ప్రసాదం పంపిణి కార్యక్రమం ప్రారంభమైంది.

**మంత్రివర్గ విస్తరణ:**

రాష్ట్ర మంత్రులుగా మరో ముగ్గురు శాసనసభ్యులు ఈరోజు ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ రాజ్ భవన్ లో వివేక్ వెంకట స్వామి , అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరి చేత మంత్రులుగా ప్రమాణం చేయించారు. కొద్ది సేపటి క్రితం రాజ్ భవన్ – చారిత్రక దర్బార్ హాల్ లో ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. ముఖ్యమంత్రి A రేవంత్ రెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , శాసనసభ స్పీకర్ G ప్రసాద్ కుమార్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డిజిపి Dr

జితేందర్, MIM శాసన సభా పక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీ , పలువురు పార్లమెంటు , శాసనసభ్యులు హాజరయ్యారు.

**(Soundbyte- ప్యాకేజ్)**

దీంతో రాష్ట్ర మంత్రుల సంఖ్య మొత్తం 15కు చేరిందని మా ప్రతినిధి చెబుతున్నారు. కొత్తగా ప్రమాణ స్వీకారం చేసిన ముగ్గురూ మొదటి సారి శాసనసభకు ఎన్నికైన వారే కావటం విశేషం. చెన్నూరు శాసన సభ్యులు వివేక్ వెంకటస్వామి గతంలో పార్లమెంటు సభ్యులుగా కూడా సేవలందించారు. ధర్మపురి నియోజక వర్గానికి అడ్లూరి లక్ష్మణ్ , మక్తల్ నియోజక వర్గానికి వాకిటి శ్రీహరి ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

**-MSL**

**MLA ADLURI**

జగిత్యాల జిల్లా ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు మంత్రి పదవి లభించడం పట్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకుంటున్నారు.

**- పిటిసీ , జగిత్యాల**

**MLA VIVEK**

మంచిర్యాల జిల్లా చెన్నూర్ శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామికి రాష్ట్ర మంత్రివర్గం లో చోటు దక్కడం పట్ల నియోజకవర్గం ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. జైపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యకర్తలు బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు.

**- పిటిసీ, మంచిర్యాల**

**మాగంటి:**

జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతి చెందారు. ఆయన వయసు 62 సంవత్సరాలు. గత కొన్ని రోలుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన గచ్చిబౌలి ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ... ఈ ఉదయం తుదిశ్వాస విడిచారు. మాగంటి గోపీనాథ్ మృతి పట్ల కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి , బీఆర్ఎస్ అధినేత , మాజీ ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు , మాజీ

మంత్రులు కె తారక  రామారావు, టి హరీశ్ రావు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మరణం బీఆర్ఎస్‌కు తీరని లోటని వారు అన్నారు. మధ్యాహ్నం జూబ్లీహిల్స్ మహా ప్రస్థానంలో అంత్య క్రియలు జరుగుతాయి. అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.

**-డెస్క్**

**ప్రజల కథే - నా ఆత్మ కథ:**

హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ రచించిన  'ప్రజల కథే- నా ఆత్మకథ' పుస్తకాన్ని మాజీ రాష్ట్రపతి రామ్ నా   థ్ కోవింద్ ఈరోజు హైదరాబాద్ లో ఆవిష్కరించారు. శిల్పకళా వేదికలో ఆవిష్కరించిన ఈ పుస్తకం మొదటి కాపీని మాజీ ఉప        రాష్ట్రపతి M వెంకయ్య నాయుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు అందించారు. ఆం     ధ్రప్రదేశ్, త్రిపుర, ఒడిషా గవర్నర్లు, తెలంగాణ IT శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర బాబు  , రోడ్లు భవనాల మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి    తో సహా పలు రంగాల ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ    , బండారు దత్తాత్రేయ అజాత శత్రువని, ప్రజా సేవ పట్ల ఆయన అంకిత భావం ప్రస్తుత రాజకీయ నాయకులకు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.

----MSL

**చేప ప్రసాదం:**

మృగశిర కార్తె సందర్భంగా నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఈ రోజు   , రేపు జరిగే చేప ప్రసాదం పంపిణీ ఈ ఉదయం 9 గంటలకు మొదలైంది. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్   , మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ లతో కలసి శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందుకు గాను రైల్వేస్టేషన్లు, బస్ స్టేషన్ నుంచి ఎగ్జిబిషన్ మైదానం వరకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడిపిస్తోంది. ఈ యేడాది  42 క్యూలైన్లు ఏర్పాటు చేశారు. చేప ప్రసాదం కోసం టోకెన్లు అందిస్తున్నారు. మీడియా ప్రతినిధుల కోసం ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశారు. ఎగ్జిబిషన్ పరిసరాల్లో రేపు సాయంత్రం వరకు ట్రాఫిక్ ఆంక్షలు

అమలులో ఉంటాయని, ప్రయాణికులు ప్ర త్యామ్నాయ మార్గాల్లో ప్రయాణించాలని జాయింట్ సీపీ జోయల్ డేవిస్ సూచించారు.

**-డెస్క్**

**BREAK**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

**ATAL TINKERING**

కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన అటల్ టింకరింగ్ ల్యాబ్ తో వెనుకబడిన ప్రాంతాల విద్యార్థులకు సైన్స్ పై అవగాహన కలుగుతోందని ఆసిఫాబాద్ సరస్వతీ శిశు మందిర్ ప్రధానోపాధ్యాయులు కోటేశ్వర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఈ పాఠశాలకు అటల్ టింకరింగ్ ల్యాబ్ మంజూరైంది. తమ పాఠశాల ఈ పథకానికి ఎంపిక కావడం సంతోషంగా ఉందనీ , ల్యాబ్ కారణంగా విద్యార్థులు సైన్స్ పట్ల అమితాసక్తి కనబరుస్తున్నారని కోటేశ్వర్ తెలిపారు. బిజెపి పరిపాలన 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన ఆకాశవాణి ప్రతినిధితో మాట్లాడుతూ....

------ బైట్ కోటేశ్వర్ -----

PTC, ఆసిఫాబాద్

**TELANGANA – MOS HOME**

కేంద్ర ప్రభుత్వం రహదారులు , మౌలిక సదుపాయాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బి. సంజయ్ కుమార్ అన్నారు. కరీంనగర్ లోక్‌సభ నియోజకవర్గం ఖాజీపూర్‌లో 14 లక్షల రూపాయలకు పైగా వ్యయంతో నిర్మించిన రోడ్డును సంజయ్ కుమార్ ప్రారంభించారు. ఆసిస్ నగర్ లో పార్లమెంట్ సభ్యుల స్థానిక ప్రాంత అభివృద్ధి

పథకం కింద 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న మార్కెట్ షెడ్ కు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... కరీంనగర్ శాసనసభ నియోజక వర్గంలో రోడ్డు నిర్మాణాలతో పాటు వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ఎత్తున చేపడుతున్నామని, ఈ ఏడాది 31 కోట్ల రూపాయల విలువ గల అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు.

-NSD

**MLA SRINIVAS**

నిరుపేదల సొంత ఇంటి కల నెరవేర్చడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని... ప్రభుత్వ విప్ , వేములవాడ  శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఆయన  ఈ రోజు భూమి పూజ చేశారు.
పిటిసి, రాజన్న సిరిసిల్ల

**యోగా:**

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని వేములవాడ అగ్ని మాపక అధికారి అనిల్ కుమార్ అన్నారు. యోగా దినోత్సవ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా... రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అగ్నిమాపక కేంద్రంలో యోగా శిక్షణ శిబిరం నిర్వహించారు. అయుష్ విభాగం యోగా శిక్షకులు ఎలిగేటి కృష్ణ, రిషిక ఆధ్వర్యంలో యోగా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మారుతున్న కాలంతో   పాటు వచ్చే వ్యాధులు , మానసిక ఒత్తిడిని తట్టుకునేందుకు యోగా ఉపయోగపడుతుందనీ... అందుచేత ప్రతి ఒక్కరూ  యోగా చేయాలని సూచించారు. శిక్షణ అనంతరం యోగాపై అవగాహన ర్యాలీ నిర్వహించారు.
- పిటిసి  రాజన్న సిరిసిల్ల

**శిధిల భవనాల కూల్చివేత:**

నల్లగొండ జిల్లాలో శిథిల భవనాల గుర్తింపు ప్రక్రియ ప్రారంభమైంది. రుతుపవనాల కారణంగా వర్షాలు కురుస్తుండటంతో ముందు జాగ్రత్త చర్యగా.... తగు కార్యాచరణ రూపొందించాలని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లాలో శిథిల భవనాలపై సర్వే చేపట్టారు.
-పీటీసీ, నల్గొండ

**SPECIAL FEATURE - 11 YEARS OF GOVT (T4P1)**

**NRT:**
సేవా, సుపరిపాలన, దయ సంక్షేమం అనే ప్రధాన సూత్రాలతో గత దశాబ్ద కాలంగా దేశం అద్భుత పరివర్తనను సాధించింది. కీలక రంగాల్లో గత 11 ఏళ్లుగా కేంద్ర ప్రభుత్వం చేసిన కృషిపై ఆకాశవాణి వార్తా విభాగం ప్రత్యేక కథనాల శ్రేణిని ప్రసారం చేస్తోంది. మధ్యతరగతి ప్రాలకు సాధికారత కల్పించిన ఆర్థిక సంస్కరణలపై ఈరోజు దృష్టి సారిద్దాం.

**Voice cast**
గత దశాబ్ద కాలంగా దేశ అభివృద్ధి ప్రయాణం , మధ్య తరగతి ప్రజలు కేంద్రంగా జరిగింది. వారి ఆకాంక్షలను నెరవేర్చేటానికి ప్రభుత్వం పలు ఆచరణాత్మక చర్యలు చేపట్టింది. మధ్యతరగతి వారి సాధికారత కోసం ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాల్లో పన్ను సంస్కరణలు , సామాజిక భద్రత, నైపుణ్య అభివృద్ధి కీలక అంశాలుగా నిలిచాయి. ప్రభుత్వ కొత్త పన్ను విధానం కింద 12 లక్షల రూపాయల వరకు ఆదాయం పన్ను లేనిదిగా మారింది. 25 ఏళ్ళ నుంచి సేవలందిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు ఏకీకృత పెన్షన్ విధానం – UPS కింద బేసిక్ వేతనంలో 50 శాతం పింఛనుగా లభిస్తుంది. మరోవైపు నైపుణ్యాభివృద్ధిపై కూడా ప్రభుత్వం దృష్టి పెట్టింది. ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన కింద కోటిన్నర మంది పైగా యువత పరిశ్రమలకు సంబంధించిన శిక్షణ పొందారు. 2016 నుండి 40 లక్షల మంది పైగా అప్రెంటిస్ ల నియామకానికి జాతీయ అప్రెంటీస్ షిప్ ప్రమోషన్ పథకం దోహదం చేసింది. ఈ సందర్భంగా మంగపతిరావు మాట్లాడుతూ...

**బైట్ ... మంగపతిరావు**

**NRT:**

పౌరులను వినటం, వ్యవస్థను సరళీకృతం చేయటం, వాగ్దానాలను నెరవేర్చటం అనే సూత్రాలపై ప్రభుత్వ కార్యాచరణ స్పష్టంగా ఉంది.

---Desk